క్లుప్తంగా

నేడు మొవ్వలో వలంటీర్లకు ఇంటర్వ్యూలు

మొవ్వ: ఈ నెల 10వ తేదీన జరగాల్సిన వలంటీర్ల ఇంటర్వ్యూలు వాయిదా పడి ఈనెల 12వ తేదీన జరుగుతాయని ఎంపీడీవో జి.సుధా ప్రవీణ్ వెల్లడించారు. మండలంలో భట్లపెనుమర్రులో-1, చినముత్తేవిలో 2, కాజ-2లో 2, పెదముత్తేవిలో 1, మంత్రిపాలెంలో 3, కొండవరంలో 1, నిడుమోలులో 4, పెడసనగల్లులో 2 పోస్టులు ఖాళీలు ఉండగా 30 దరఖాస్తులు అందాయని వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు బుధవారం ఉదయం 10.30 గంటలకు మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఓ సెట్ ఫొటోస్టాట్ కాపీలతో హాజరుకావాలని ఎంపీడీవో వెల్లడించారు.

నేడు నిడుమోలులో నీలి కవాతు

నిడుమోలు(మొవ్వ): బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బారిస్టర్ పట్టా పొంది 100 వసంతాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 12వ తేదీన మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో నీలి కవాతు, మహా బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నిడుమోలు, సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నిడుమోలు అంబేడ్కర్ నగర్ నుంచి విజయవాడ రోడ్డులో బుధవారం సాయంత్రం 5గంటల నుంచి కవాతు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ఏపీ ఎస్సీసెల్ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, సమతా సైనిక్ దళ్ సౌత్ ఇండియా ఉపాధ్యక్షుడు షాన్ రేంజర్ల రాజేష్, ఏపీ సమతా దళ్ అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు, సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర బాబు పాల్గొంటారని, స్థానిక యువత ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

చురుగ్గా ఉపాధి హామీ పనులు

రాపర్ల(పామర్రు): మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో పోలు రాజు తెలిపారు. మండలంలోని రాపర్ల గ్రామంలో జరుగుతున్న పంట బోదె పూడిక తీత పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీలలో 2,500 మంది ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారని తెలిపారు. పోలవరం, నిమ్మలూరు గ్రామాల్లో చెరువు పూడిక తీత పనులు నిర్వహిస్తున్నారన్నారు. మిగిలిన గ్రామాలలో పంట బోదెలలో పూడిక తీత పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, ఫీల్డు అసిస్టెంట్ ఏడుకొండలు, మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

చంద్రబాబుపై క్రైస్తవ సంఘాల నేతల మండిపాటు

గుడివాడ టౌన్: క్రైస్తవ సమాజాన్ని కించపరిచిన చంద్రబాబు క్రైస్తవ సంఘాలతో ఎలా సమావేశమవుతారని పలువురు క్రైస్తవ సంఘాల నేతలు చంద్రబాబుపై మండిపడ్డారు. గుడివాడ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంపటి సైమన్, కేజీ విక్టర్ పాల్ తదితర నేతలు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బలవంతంగా క్రైస్తవ మతమార్పిడులు జరుగుతున్నాయని బహిరంగ వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు, నేడు క్రైస్తవుల ఓట్ల కోసం సమావేశాలు నిర్వహించడాన్ని తప్పుబట్టారు. చంద్రబాబు తన వ్యాఖ్యలకు సమాధానం చెప్పిన తర్వాతే గుడివాడలో క్రైస్తవ సంఘాలతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ గుడివాడ పట్టణ అధ్యక్షుడు ఏలేటి విలియం జోషి, నాయకులు మందా సువర్ణ బాబు, పండు, విజయ రాజు, రాజేష్ పాల్గొన్నారు.

క్రైస్తవ ద్వేషి చంద్రబాబు

పామర్రు: క్రైస్తవ వ్యతిరేకి అయిన చంద్రబాబు క్రైస్తవులను కించపరిచే విధంగా మాట్లాడిన వ్యక్తి అని, ఆయన ఏ విధంగా ఈనెల14న గుడివాడలో జరిగే క్రైస్తవ నాయకుల ఆత్మీయ సమావేశానికి హాజరవుతారని ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘం పామర్రు టౌన్ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల ప్రశ్నించారు. స్థానిక విజన్‌లైఫ్ సెంటర్‌లో మంగళవారం పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయమై చంద్రబాబు క్రైస్తవులకు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఆత్మీయ సమావేశానికి రానీయకుండా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

విద్యుత్ చౌర్యం సామాజిక నేరం

మండవల్లి: విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని విజిలెన్స్ ఎస్ఈ ఎం. అల్ఫాన్స్ అన్నారు. మండలంలో విద్యుత్ వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలు, ఆక్వాపై విద్యుత్ శాఖ, విజిలెన్స్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈఈ వెంకటేశ్వర్లు, టి.రామకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు 45 బృందాలుగా ఏర్పడి 1896 గృహ సర్వీసులు, 83 వాణిజ్య సముదాయాలు, 309 ఆక్వా సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో 156 సర్వీసులకు అదనపు లోడ్, 366 కేడబ్ల్యూ మొత్తానికి రూ.7 లక్షల 35 వేలు అపరాధ రుసుం విధించారు. విద్యుత్ చౌర్యం నేరమని విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే 94408 12363, 83310 14951 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. తనిఖీలలో హనుమాన్ జంక్షన్, గుడివాడ, కైకలూరు సబ్ డివిజన్‌కు సంబంధించిన డీఈఈలు, ఏఈలు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, విజిలెన్స్ శాఖల డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిబా పూలే

కైలే అనిల్‌కుమార్, పామర్రు శాసన సభ్యుడు



తోట్లవల్లూరు మండలం పెనమకూరులో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ముదినేపల్లిలో పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



పెదపారుపూడిలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ గోగం సురేష్ తదితరులు



ఆటపాక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

పామర్రు: విద్యను అన్ని వర్గాల ప్రజలకు అందించాలని పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధన కోసం అందరూ కలిసి పనిచేయాలని పామర్రు శాసన సభ్యుడు కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రులోని తన కార్యాలయంలో పూలే జయంతి సందర్భంగా మంగళవారం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన సంఘ సంస్కర్త, తత్వవేత్త మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. సమాజం విద్యతోనే అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని ఆకాంక్షించిన మొట్ట మొదటి వ్యక్తి పూలే అన్నారు. స్త్రీలు కూడా విద్య నేర్చుకోవాలనే ఉద్దేశంతో తన భార్య సావిత్రి పూలేకు చదువు నేర్పించి ఆమె చేత బాలికలకు చదువు చెప్పించారన్నారు. దేశంలో తొలిసారిగా మహాత్మా అన్న బిరుదు పొందిన వ్యక్తి పూలే అన్నారు. కార్యక్రమంలో మండల రైతు సలహామండలి అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, పామర్రు సర్పంచ్ కె.కస్తూరి, ఉప సర్పంచ్ డి.బాల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దాలిపర్తి ప్రసాద్, శివరామకృష్ణ హరిబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో...

తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామంలోని దక్షిణ హరిజనవాడలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే అనిల్ కుమార్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెనమకూరు సర్పంచ్ నందేటి గంగాభవాని, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, ఎంపీటీసీ మరీదు మధుబాబు, తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో...

పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కాసాని వేదసుప్రజ మాట్లాడుతూ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ గుర్విందపల్లి వంశీ సచివాలయ మండల కన్వీనర్ పరసా జగన్, అగినపర్రు పీఏసీఎస్ బ్యాంక్ అధ్యక్షుడు అక్కనేని సతీష్, సీనియర్ నాయకులు పాతూరి చంద్రపాల్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గొర్కిపూడి బుజ్జి, మాజీ సర్పంచ్ తిరుమలశెట్టి బోసుబాబు, బొల్లా సాంబశివరావు, బండ్రపల్లి శ్యాంప్రసాద్, మీర్జాకుమేల్ ఆలీ, మదిరి మహేష్, జుఝువరపు సురేష్, మండల పరిషత్ అధికారులు పాల్గొని మహాత్మ జ్యోతిరావుపూలే గారి చిత్రపటానికి నివాళులర్పించారు.

బిళ్లపాడులో...

గుడివాడరూరల్: ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని నాగార్జున యూనివర్సిటీ స్కాలర్ రామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని బిళ్లపాడు గ్రామంలో జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను బిళ్లపాడు యూత్ సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి యూత్ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ స్కాలర్ రామకృష్ణ, యూత్ సభ్యులు శ్రీకాంత్, అశోక్, వంశీ, అజయ్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

గుడివాడలో జ్యోతిరావు పూలేకు ఘన నివాళి



గుడివాడ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు

గుడివాడటౌన్: దేశంలో ఆదర్శవంతమైన నేతలలో మహాత్మ జ్యోతిరావు పూలే ప్రముఖులని పలువురు నాయకులు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణ రెడ్డి, నాయకులు సింగిరెడ్డి, చింతల భాస్కర రావు, నైనవరం శేషుబాబు, చుండూరు శేఖర్, టీవీ రమణ కుమార్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం గుడివాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లేశ్వరరావు, నాయకులు కె.వి శ్రీనివాస్, జి.ప్రభాకర్, జి.రమేష్, మూడెడ్ల ఉమా, రంగా రావు, రావులకొల్లు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసి మురళి పాల్గొన్నారు

గుడ్లవల్లేరులో...

గుడ్లవల్లేరు:మహాత్మా జ్యోతీరావు పూలే ఆనాటి కాలంలో సామాజిక అసమానతలను రూపుమాపారని శ్రీ సాయి విద్యానికేతన్ విద్యా సంస్థ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ అన్నారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం పాఠశాలలో పూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు.

మొవ్వ మండలంలో...

మొవ్వ:బడుగు, బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన సంఘ సంస్కర్త, మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుడని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పిట్టు శ్రీనివాసరావు అన్నారు. పూలే జయంతిని మొవ్వ మండలం పెదపూడి శాంతి కాంప్లెక్స్‌లో మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రాధేశ్యామ్, తాళ్లూరి మోహన్ కుమార్, హసన్ అలీ, హైదర్ అబ్బాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో...

పెదపారుపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎంపీపీ గోగం సురేష్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.నాగభూషణం, డివిజన్ రెవిన్యూ సంఘం అధ్యక్షుడు చాట్ల అజయ్‌కుమార్ జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కైకలూరులో...

కై కలూరు: భారతదేశం గర్వించదగిన ఆదర్శనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆటపాకలోని పార్టీ కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయసాధనకు అందరూ కృషి చేయాలన్నారు.వైఎస్సార్ సీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాలూకా సెంటర్ వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళి అర్పించారు. సాహితీవేత్త చింతపల్లి వెంకటనారాయణ, బీసీ నాయకులు బొమ్మనబోయిన విజయలక్ష్మి, పోసిన పాపారావుగౌడ్, పూల రాజీ, మోదుగుమూడి లక్ష్మయ్య పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడు

ముదినేపల్లి రూరల్: ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే నేటి తరానికి ఆదర్శప్రాయుడని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా పూలే విగ్రహం వద్ద మంగళవారం జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపీటీసీ సభ్యుడు జంపాన కోటయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో...

పూలే జయంతి సందర్భంగా స్థానిక పూలే విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కమిటీ గౌరవ అధ్యక్షుడు పీవీ రమణ, గౌరవ కార్యదర్శి నిమ్మగడ్డ భిక్షాలు ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పళ్లెం పుల్లేశ్వరరావు, కార్యదర్శి జన్ను వీరవెంకటేశ్వరరావు, కోశాధికారి ఈడే శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సింగరాయపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం ఎం.రామమోహనరావు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

మండవల్లిలో...

మండవల్లి: సమసమాజ నిర్మాణానికి జీవిత పర్యంతం పోరాటం చేసిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని మండవల్లి, ప్రత్తిపాడు సర్పంచ్‌లు మెండా ఝాన్సీ, బేతపూడి యేసోబురాజు, అంబేడ్కర్ అసోసియేషన్ మండవల్లి అధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కరరావు అన్నారు. స్థానిక సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి సర్పంచ్ ఝాన్సీ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మెండా సురేష్, దాసరి యోహానురాజు, జై భీమ్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వట్టిప్రోలు సుధీర్, ఆనందదాసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా వైఎస్సార్‌సీపీ పాలన



నిడుమోలులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



కోడూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో మిస్డ్ కాల్ ఇస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



పామర్రు12 వ వార్డులో ఇంటికి జగన్ స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్ తదితరులు



చౌటపల్లిలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

నిడుమోలు(మొవ్వ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సంక్షేమానికి చిరునామాగా మారిందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మొవ్వ మండలం నిడుమోలు సెంటర్, బందరు రోడ్డులో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మంగళవారం పార్టీ నాయకులు, అధికారులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా అడుగులు ముందుకు వేస్తూ ఇంటింటికీ వాల్ స్టిక్కర్లు, మొబైల్ స్టిక్కర్‌లు అంటించారు. టీడీపీ ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాలకు మధ్య తేడాను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా స్థానికులు గ్రామంలో తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ కొమరగిరి అంజలి, వైస్ ఎంపీపీ డొక్కు వెంకటేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, గ్రామ సచివాలయాల కన్వీనర్ గొరిపర్తి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ పాల్గొన్నారు.

పామర్రులో...

పామర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలే రానున్న కాలంలో జగన్‌ను మరలా అధికారంలోకి తీసుకువస్తాయని వైస్‌ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు అన్నారు. పామర్రు టౌన్‌లోని కోటిరెడ్డి పేటలో 'మానమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పేటలోని ఇంటింటికీ తిరిగి గత నాలుగు ఏళ్లుగా జగన్ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి అందిన పథకాలను వారికి తెలియజేసి ప్రభుత్వం పట్ల అవగాహన కల్పించారు. గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుత జగన్ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. తదుపరి కిట్లను పంపిణీ చేశారు. స్టిక్కర్లను వారి అనుమతితో వారి ఇంటి గోడలకు, సెల్ ఫోన్‌లకు అతికించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, సచివాలయం-2 కన్వీనర్ కాకర్ల శివ శంకర్, నాయకులు ఓబులశెట్టి కోటేశ్వరరావు, ఉల్లి నాగేశ్వరరావు, వెంకట్రావ్, వలంటీర్ రవికుమార్ పాల్గొన్నారు.

జగనన్నతోనే సుస్థిర పాలన సాధ్యం

గుడివాడరూరల్: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి అన్నారు. మండలంలోని చౌటపల్లి గ్రామంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌తో కలసి ఇంటింటికీ తిరిగి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయా ఇళ్లకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటికీ ఆర్థిక లబ్ధి చేకూరే విధంగా పథకాలను రూపొందించి సమర్థంగా అమలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉంటుందని వివరించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ వలంటీర్లు, గృహ సారథులు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గొర్రె పాండురంగారావు, చిన్ని సత్యదుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. బొమ్ములూరు గ్రామంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి వారి అంగీకారంతో సంక్షేమ పథకాల స్టిక్కర్లను అంటించారు.

గుడ్లవల్లేరులో...

గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరులో మంగళవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. వలంటీర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో వారికి జరిగిన మేలును అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ జగన్ స్టిక్కర్లను అంటించుకునేందుకు గ్రామస్తులు ముందుకొచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, సర్పంచి మేడేపల్లి రవికుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు సాంబశివరావు పాల్గొన్నారు.

పామర్రులో...

పామర్రు: ప్రతి కుటుంబాన్ని నేరుగా కలుసుకునే విధంగా రూపొందించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ఎంతో ప్రజాదరణ లభిస్తోందని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. గ్రామంలోని 12వ వార్డు గాంధీనగరంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటి యజమానుల అనుమతితో వారి ఇళ్లకు జగన్ స్టిక్కర్లను అంటించారు, మొబైల్‌పై జగన్ స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, మండల రైతు సలహా మండలి అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వార్డు మెంబరు ఆరేపల్లి శ్రీహరి, పార్టీ నాయకులు గృహ సారథులు ఆరేపల్లి రాంబాబు, అబ్దుల్ బాజానీ, కుంభారవి, వలంటీర్లు ఆరేపల్లి విజయలక్ష్మి, పరసా అనిత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ముదినేపల్లి రూరల్: ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి జగనన్నను, వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెదపాలపర్రు, కోడూరు, ముదినేపల్లి-1, ముదినేపల్లి-2, పెయ్యేరు, పేరూరు సచివాలయాల పరిధిలో 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డీఎన్నార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రజలకు కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ పాలనలో ప్రజలు పడిన పాట్ల గురించి వివరిస్తూ ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనలో ప్రజలకు జరుగుతున్న మేలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, ముదినేపల్లి సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు, నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు, బొర్రా శేషుబాబు, కోమటి విష్ణువర్ధన్, కొల్లి నాని, షేక్ అల్లాభక్షు పాల్గొన్నారు.

మండవల్లిలో...

మండవల్లి: మండవల్లి గ్రామ సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మంగళవారం సర్పంచ్ మెండా ఝాన్సీ ఆధ్వర్యాన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్, కన్వీనర్ వల్లూరి శివరామకృష్ణ, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు. చావలిపాడులో సర్పంచ్ తలారి ధనలక్ష్మి ఆధ్వర్యంలో, లోకుమూడి గ్రామంలో సర్పంచ్ కర్రేటి నాగమణి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

నైతిక విలువలతో కూడిన విద్య నేర్చుకోవాలి

అడ్డాడ(పామర్రు): నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థిదశ నుంచి అలవర్చుకోవాలని మానవత సంస్థ రీజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్ అన్నారు. అడ్డాడ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై శిక్షణతో పాటు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను మంగళవారం అందజేశారు. అనంతరం విద్యార్థులకు కెరియర్ గైడెన్సు పుస్తకాలను అందజేశారు. మానవత కో చైర్మన్ ఐవీఎస్ మనోహరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం డి.పద్మ, ఎం.సీతారామాంజనేయులు, మానవత డైరెక్టర్లు పామర్తి వెంకటనారాయణ, తుంగల వేణు ప్రసాద్, కట్టా శ్రీనివాసరావు,మురళీ, ఎన్.త్రివిక్రమరావు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ జయమంగళ ప్రమాణస్వీకారం



కైకలూరు: ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ బుధవారం ఉదయం 11 గంటలకు అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి అభిమానులు, కొల్లేరు ప్రజలు భారీగా తరలివెళ్లనున్నారు. కొల్లేరు ప్రాంతం నుంచి తొలి ఎమ్మెల్సీగా జయమంగళ రికార్డుకెక్కారు. ఆయన 2001 నుంచి 2006 వరకు కై కలూరు మండల జెడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశారు. 2009లో టీడీపీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014లో పొత్తుల్లో భాగంగా సీటును త్యాగం చేసి టీడీపీలో ఉంటూ 2019 ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. ఎన్నికల తర్వాత టీడీపీలో అవమానాలు భరించలేక వైఎస్సార్ సీపీలో చేరారు.

బీసీ కులగణనపై సీఎం నిర్ణయం చారిత్రాత్మకం

కైకలూరు: రాష్ట్రంలో బీసీ కులగణనపై అధ్యయనానికి కమిటీని నియమిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని రాష్ట్ర వడ్డీలు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సైదు గాయత్రీ సంతోషి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాన్ని విజయవాడలో బీసీ సంక్షేమ, సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మంగళవారం వెల్లడించారన్నారు. రాష్ట్రంలో బీసీలందరూ సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మండవల్లి: మండలంలోని కొర్లపాడు గ్రామానికి చెందిన కోలా సత్యనారాయణ మండవల్లి సొసైటీలో రుణం తీసుకుని ఇటీవల మృతి చెందాడు.

ఈ నేపథ్యంలో అతని కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం పీఏసీఎస్ చైర్‌పర్సన్ బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, కొర్లపాడు సర్పంచ్ యడాలి నాగేశ్వరరావు తదితరులు సత్యనారాయణ భార్యకు సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.